Regd. No.
H. NB. 55
సంపుటి: 56
సంచిక: 28

# జమీన్‌రైతు

12 7 85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

# పంటపై పన్ను వేస్తాడట అన్న!

రాష్ట్ర బడ్జెట్‌లో ఏర్పడిన భారీ లోటుమొత్తాన్ని పూడ్చుకోవడానికి కొత్త పన్నులు వేసే కార్యక్రమంలో భాగంగా రైతుల వంటపాయలపై పన్ను విధించి నీటితీరువా పన్నుమొత్తాన్ని హెచ్చించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. రాష్ట్ర ఏడవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడిని తగు మొత్తంలో సమకూర్చుకొనేందుకు ఆర్థిక వనరులలో లోటును పూడ్చుకోవానికి

**మా హైదరాబాదు విలేఖరి**

240 కోట్లరూపాయల ఆదాయం లభించే విధంగా కొత్త పన్నులు విధిస్తామని ప్రభుత్వం ప్రణాళికాసంఘానికి మాట ఇచ్చింది. అసలే సామాన్యుడు వినియోగించే అటుకులు, మరమరాలు, పప్పులు వంటి వస్తువులనుకూడా వదలకుండా గత రెండునెలలనుంచి 18 ఆర్డినెన్స్‌లను జారీచేసి ప్రభుత్వం పన్ను విధించింది. మున్నెన్నడూ లేనివిధంగా ఆర్. టి. సి. ఛార్జీలను, పాలధరను పెద్దమొత్తంలో పెంచి చాలీచాలని ఆదాయంతో బాధపడుతున్న పట్టణవాసుల పాట్ల అగచాట్లను మరింత పెంచారు. దీనికితోడు హైదరాబాద్‌లో సరికొత్తగా వాహనాలనుంచి పార్కింగ్ పన్నును కూడా వసూలుచేయడం ఆరంభించారు.

గత రెండునెలలనుంచి కొత్తగా విధించిన పన్నులవల్ల ప్రభుత్వానికి అదనంగా వందకోట్ల రూపాయల ఆదాయం లభిస్తుంది. ఈ పన్నులవల్ల సామాన్యులు, మధ్యతరగతి ప్రజలపైనే ఎక్కువగా భారంపడిందని తెలుగుదేశంపార్టీకి ఓట్లు వేసి గెలిపించినందుకు వారికి జరిమానా విధించారనే విమర్శలకు ప్రభుత్వం గురైంది. అందువల్ల అదనంగా మరో 140 కోట్ల రూపాయల అదాయం సంపాదించేందుకు ఇక మంచి రైతులపై, ఉన్నతవర్గాలవారిపై పన్నులు విధించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. కొత్తగా పన్నులు వేయడానికి గాను మొత్తం 218 వస్తువుల జాబితాను అధికారులు రూపొందించారని, వాటిలో దేనిపైవేయాలి, దేనిపై వేయకూడదు అని మల్లగుల్లాలు పడుతున్నారని తెలిసింది. వ్యవసాయ ఆదాయంపై పన్నువిధించే ప్రతిపాదనను, నీటి తీరువా హెచ్చింపు ప్రతిపాదనను ఇటీవల మంత్రివర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అయితే రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ యతిరాజారావు దీనిని గట్టిగా వ్యతిరేకించడంతో పెండింగ్‌లో పెట్టారని తెలుస్తున్నది. ఏకారణంచేతనైనా వ్యవసాయపన్నును విధించలేకపోయినప్పటికి నీటితీరువా హెచ్చింపు మాత్రం తథ్యమని అంటున్నారు,

రాష్ట్ర బడ్జెట్‌లో పెద్దయెత్తున లోటును ప్రజలనెత్తిన మోయలేని అధిక పన్నులభారం మోపేందుకు దోహదం చేసింది. రెండురూపాయల కిలోబియ్యం పథకమేనని చెప్పనక్కరలేదు. ఈ పథకం కింద అయ్యే సబ్సిడీ వ్యయం 160 నుంచి 180 కోట్లుమాత్రమేనని చెప్తున్నప్పటికి వాస్తవానికి ప్రభుత్వానికి 250 కోట్లరూపాయలు ఖర్చవుతున్నదని తెలిసింది. దీనికితోడు జనతాచీరెలు,


> **రోజురోజుకూ క్రుంగిపోతున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే దారి కానక రైతును కొల్లగొట్టాలనితలపెడుతున్నారు**

వస్త్రాలు, తదితర పథకాలకు మరో 50 కోట్లరూపాయలమేరకు ఖర్చవుతున్నాయి. ఆర్థిక పరిస్థితిని అంచనావేయకుండా ఓట్లు దండుకోడానికి పంచేసు పథకాలపేరిట గతరెండేళ్ళుగా ఎడాపెడా నిధులను ఖర్చుచేసినందుకు రాష్ట్రప్రభుత్వం ఇప్పుడు చేదుఫలితాలను చవిచూస్తున్నదని నిపుణులు అంటున్నారు. ఎన్ని పన్నులు వేసినప్పటికీ రెండురూపాయల కిలోబియ్యం పథకం కొనసాగినంత కాలం ఆర్థికపరిస్థితి కుదుటపడదని వారు పంపోయిస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి శ్రీ రామారావుమాత్రం ఆ సలహా కాని; తన అధికారానికి కల్పవృక్షంగా భావిస్తున్నందువల్ల వారిచ్చిన సూచనలు పట్టించుకోవడంలేదు. ఆర్థిక పరిస్థితిని కొంతైనా మెరుగుపరచుకోవడానికి బియ్యం పథకంధరను 2-00 నుంచి 2-50 పైసలకు పెంచాలని వారు చేసిన సూచనను అమలుచేయడానికి ముఖ్యమంత్రి నిరాకరిస్తున్నారని అంటున్నారు, ఆ విధంగాచేస్తే తన పాపులారిటీ తగ్గుతుందేమోనని ఆయన భయపడుతున్నట్లుగా చెబుతున్నారు.

ఏదీ ఏమైనప్పటికి ఎన్. టి. ఆర్. ప్రభుత్వం వేస్తున్న పన్నులపట్ల ఆయనను సమర్థిస్తున్న మిత్రపక్షాలుమాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నాయని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆతపై స్వాచొప్పున ఆర్. టి. సి. ఛార్జీలను, 20 పైసల చొప్పున పాలధరను పెంచితే దాటి ప్రభుత్వం ఎగనివడి గొంతెత్తిన మిత్రపక్షాలు రామారావు బస్సు ఛార్జీలను కిలోమీటరుకు 5 నుంచి 6 పైసల వరకు పాలధరను లీటరుకు 40 పైసలు పెంచితే విమర్శిస్తూ పత్రికా ప్రకటనలు మాత్రమే జారీచేసి ఊరకుండిపోయారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నడూ 100 కోట్ల రూపాయల మేరకు పన్నులు విధించలేదు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం వందకోట్ల పన్నులు విధించి మరో వంద కోట్ల పన్నులకు సన్నాహాలు చేస్తున్నప్పటికి మిత్రపక్షాలలో చలనం లేకపోవడంవల్ల రాజకీయ పరిశీలకులు విస్మయం ప్రకటిస్తున్నారు.

ఈ విషయం గురించి మిత్రపక్షాల నాయకులను సంప్రదిస్తే మేమేం చేయగలం ప్రజలు రామారావుకు ఓట్లవర్షం కురిపిస్తున్నారు. ఆ ప్రజలే రామారావు పాలనవల్ల విసుగెత్తిపోవాలి, అంతవరకు మాకు ఈ పరిస్థితి తప్పదు! అని అంటున్నారు. రామారావు అసలు స్వభావం గుర్తించకుండా ఆయనను నెత్తికెత్తుకుని, ఇపుడు ఈనాడు ఆయనను పల్లెత్తు మాట అనలేని పరిస్థితి తెచ్చుకోడానికి తమబాధ్యతకూడా ఉందని వారు వాపోతున్నారు.

---



DYANORA CT 212

MARK I, MARK II

డయనోర

రిమోట్ కంట్రోల్ సహాయంతో రంగుల టి వి

అన్ని మోడల్స్‌లో

పోర్టబుల్, బ్లాక్ & వైట్ టి వి లు

స్టాకు సిద్ధంగా వుంది. ఈరోజేవచ్చి తీసుకోండి.

ఆథరైజ్‌డ్ డీలర్స్

రామకృష్ణ ఎలక్ట్రానిక్స్

ట్రంకురోడ్డు - నెల్లూరు

ఫోన్ : 3919

# చెంబేడు హైస్కూలుమూసేస్తేమేలు!

గూడూరు తాలూకా చెంబేడు జిల్లాపరిషత్ హైస్కూలు విద్యార్థులు గోడుగోడుమంటున్నారు. తమ స్కూలులో చదువు చెప్పే అయ్యవార్లు లేరని, ఫలితంగా పదవతరగతిలో అందరు విద్యార్థులూ మూకుమ్మడిగా ఫెయిలయ్యారని గోలచేస్తున్నారు.

184 మంది విద్యార్థులున్న ఈ హైస్కూలులో 8, 9, 10 తరగతులకు కేవలం ఇద్దరే టీచర్లున్నారట. వారు కూడా హిందీ తెలుగు పండిట్లు. లెక్కలు, సైన్సు, సోషల్‌వంటి సబ్జక్టులు చెప్పడానికి అయ్యవార్లను నియమించమని మూడేళ్ళనుంచి జిల్లా పరిషత్ అధికారులకు విజ్ఞప్తి చేసుకున్నారట. చివరికి హైకోర్టు కలుగచేసి వారి చేతకూడా ఒక ఆదేశం ఇప్పించారట. అయినా ప్రయోజనం లేకపోయింది.

ఒకసారి ఒకపూట జిల్లాపరిషత్ గారు చెంబేడు వచ్చి, స్కూలు కమిటీకి ఒక అమూల్య సలహా దయచేశారట. అదేమిటంటే- స్కూలుకు గ్రామస్తులే ఒక దూరి భవనం కట్టి, అయ్యవార్లను వారే పెట్టి, వారికక్కడనుంచి జీతాలిస్తే అప్పుడు చూస్తాం నియామకాల సంగతి అని సెలవిచ్చారట. ఇదివిని కమిటీవారు వారికి ఒక నమస్కారం పెట్టారట. అయ్యవార్లను ముందు నియమిస్తే తర్వాత భవనం కడతామని.

### అయ్యవార్లు లేక పదవ తరగతి పరీక్షల్లో విధ్యార్థులందరూ ఫెయిలయ్యారట

పెళ్ళికావలసిన పిల్లలు చదివేది పెళ్ళికావట్లేదని వీరిద్దరి ధోరణి. మధ్యలో తాము అన్యాయంగా బలైపోతున్నామని, పాఠాలు చెప్పే నాథుడులేక పరీక్షలలో అందరూ ఫెయిలయినామని విద్యార్థులు లబోదిబోమంటున్నారు. తమ స్కూలుకి అయ్యవార్లనైనా వేయాలి లేదా టి. సి. ఇచ్చి తమకు ఇంకొక స్కూలులో చేరే అవకాశం కల్పించాలని వీరు కోరుతున్నారు. అయితే అన్నం పెట్టదు. అడుక్కుతిన్నివ్వదు అన్న సామెతగావుంది అధికార్ల ధోరణి.

అధికార్ల అసమర్థత, జి. ప. అధ్యక్ష పాలనలో వందలమంది విద్యార్థుల జీవితాలు బలికావడం ఘోరమైన నేరం. తక్షణం ఆ స్కూలుకి టీచర్లను నియమించండి. లేదంటే స్కూలేమూసి వేసి పుణ్యం కట్టుకోండి.

### తెలుగుగంగ త్రవ్వకంలో విద్యార్థులు

షోగ్గా పుస్తకాలు పట్టుకుని తిరిగే చేతులతో పార పలుగులు పెట్టి పనిచేయించడం అసామాన్యం. అయితే రాముని వారధికి ఉడుత చేయూతలాగా, తెలుగుగంగ నిర్మాణంలో తమవంతు శక్తిని వినియోగించడానికి, విద్యానగర్ కాలేజి విద్యార్థులు పనులందించారు.

ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో,

# జిల్లావార్తలు

నాయుడుపేట తాలూకా, అరిపేనిపాడు దగ్గర తెలుగుగంగ కాల్వకు శ్రమదాన్ పేర్న త్రవ్వకపని చేపట్టారు వీరు. ఈ కార్యానికి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎల్. వి. నారాయణరావు రిబ్బను కత్తిరించారు, గ్రామ మాజీ మునసబు శ్రీ ఎస్. భగవన్ నారాయణ రావు అధ్యక్షత వహించారు. కాలేజి ఎన్ ఎస్ ఎస్ విభాగాధికారి డాక్టర్ టి. సుబ్రహ్మణ్యం, విద్యార్థులు శ్రీ పి. రామమూర్తి, యు. గోపాల్ తదితరులు మాట్లాడారు. శ్రీ బి. రామచంద్రారెడ్డి స్వాగతం, శ్రీ ఎల్. సాంబమూర్తి నాయుడు వందనాలు చెప్పారు.

### గుంపర్లపాడు హాస్టల్

ఆత్మకూరు తాలూకా, గుంపర్లపాడు బి. సి. హాస్టల్ వార్డెన్ విద్యార్థులపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, సబ్బులు, గుడ్డలు అవలు యివ్వటంలేదని ఒక ఫిర్యాదు అందింది. అధికారులు విచారించడం మంచిది.

### నాయుడుపేట వృత్తివిద్య

నాయుడుపేట జిల్లాపరిషత్ హైస్కూలులో ఈ ఏడాది నుంచి వృత్తి విద్య ప్రవేశపెడుతున్నారు. తోటల పెంపకం, ప్రింటింగు వ్యవసాయ పనిముట్ల రిపేర్లు తదితర వృత్తులలో శిక్షణ ఇస్తారని హెడ్మాస్టరు శ్రీ ఆర్ వి జి కృష్ణమూర్తి తెలియజేస్తున్నారు.

### ఆత్మకూరు గ్రామాలకు కరెంట్

ఆత్మకూరు తాలూకాలోని 67 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ సుందర రామరెడ్డి ఒక పథకం సిద్ధంచేశారు, దీనికి ఎలక్ట్రిసిటీబోర్డు ఆమోదం కూడా లభించింది.

వీటిలో 37 గ్రామాలకు స్తంభాలు పరికరాలు తోలారని, అయితే పని జరగడంలేదని, ఆత్మకూరు పంచాయతీసమితి అధ్యక్షుడే ఇందుకు కారణమని ఎమ్మెల్యే ఆరోపిస్తున్నారు. పంచ అధికారులు కలెక్టరుకే బాధ్యమని పాలకులు చెప్తున్నారట. మధ్యలో గ్రామాలు నలిగి పోతున్నాయి.


### గూడూరు విద్యార్థులసమ్మె

గూడూరు టౌనులోని హైస్కూళ్ళు, కాలేజీల విద్యార్థులు 4 తేది సమ్మె చేశారు. కాలేజి ఫీజు, పుస్తకాలధరలు తగ్గించాలని, హాస్టలు భత్యాలు పెంచాలని, పదవతరగతి, ఇంటర్ విద్యార్థులకు పది గ్రేసుమార్కులు ఇవ్వాలని వీరు కోరారు.

—తరువాయి 11వ పేజీలో

మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు
బ్లూప్రింట్లు, వగైరాలను
మీరు ఇచ్చినవెంటనే మా
ఆటో జెరాక్స్ నందు
నిమిషానికి 30 కాపీలు
తీసి ఇవ్వబడును
ఆటో జెరాక్స్
... ఎదురు- నెల్లూరు
గ్రామ్సు: జెరాక్స్ ఫోన్: 3849

National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

# నెల్లూరు ముచ్చట్లు

విహంగ వీక్షకుడు

## 'కాంగ్రెసుకు జీవంపోసింది జనార్దనరెడ్డే'

నెల్లూరుజిల్లాలో కామంచి జనార్దన రెడ్డి నాయకత్వాన్ని కొనసాగిస్తామని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీ కె వి. సుబ్బారెడ్డి స్పష్టంగా చెప్పారు. 6 తేది హైదరాబాదులో జరిగిన అధ్యక్షుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, నెల్లూరు జిల్లాలో 1983 లో కాంగ్రెసు దెబ్బతిన్నదని, అయితే ఆ తర్వాత జనార్దన రెడ్డి కాంగ్రెసు వారిలోని నైరాశ్యాన్ని పారద్రోలి, పంచాయతీపదవుల నిర్వహణ ద్వారా, తరచు కార్యకర్తలసభలు, బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షుల సభలు జరపడంద్వారా, అన్నితరగతులవారి ఏకైకనాయకుడుగా కాంగ్రెసు భవనం నిర్మాణం ద్వారా జిల్లాలో కాంగ్రెసుపార్టీకి జీవం పోశారని అన్నారు. ఆయనకృషివల్లనే, కార్యకర్తలను కైతన్యవంతం చేయడం వల్లనే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి మంచి స్థానాలు లభించాయని, అందువల్ల సామంచి జిల్లాలో జనార్దనరెడ్డి నాయకత్వం క్రిందనే పనిచేస్తామని స్పష్టంగా చెప్పారు.

జిల్లాలో కాంగ్రెస్ వారందరూ సుబ్బారెడ్డి మాటలసారంలోని వాస్తవాన్ని అవగతం చేసుకోగలిగితే, జిల్లాలో భవిష్యత్తు కాంగ్రెస్‌దే.

## జనార్దనరెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎం. జనార్దనరెడ్డి 14 తేది మద్రాసు వెళ్ళారు; 15 తేది ఢిల్లీకి ప్రయాణమై వెళ్ళి పర్యటించి 18 తేది ఉదయం నెల్లూరు వస్తారు.

## కలెక్టర్

నెల్లూరుకు కొత్త కలెక్టర్‌గా నియమితులైన శ్రీ వజ్ర్ రావడంలేదని, ఆయన స్థానంలో శ్రీ సక్తర్ ప్రసాద్ నియమించబడినారని వినవస్తూంది. ఉత్తర్వులింకా రాలేదు.

## కిలో బంగారం దొరికింది

నెల్లూరు సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు జిల్లాలో ఇద్దరు వ్యక్తులనుంచి దాదాపు కిలో దొంగబంగారం స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరూ నెల్లూరు రైల్వే స్టేషనులోనే దొరికారట.

8 తేది ఉదయం స్టేషనులో సందేహాస్పదంగా కన్పించిన ఒక వ్యక్తిని నిలిపి సోదాచేస్తే 670. 800 గ్రాముల బంగారు బయటపడిందట. దీని విలువ లక్ష 35 వేలా 500 లట.

అరక్కోణానికి చెందిన ఈ వ్యక్తిని అధికారులు అరెస్టుచేశారు.

అంతకుక్రితం అదే స్టేషనులో 121.250 గ్రాముల బంగారు తీసుకుని వెళుతున్న ఇంకొక వ్యక్తిని పట్టుకొని, స్వాధీనంచేసుకున్నారు. దీని విలువ 28 వేలా 280 రూపాయలట. ఏసిస్టెంట్ కలెక్టర్ శ్రీ బి. ఎం. పవార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## టీచరు సతీమణిపై అత్యాచార యత్నం

వెంకటగిరి తాలూకా గజవల్లిలో ఒక గృహిణిని చెరచడానికి యత్నించారట కొందరు దుర్మార్గులు. 7 తేదిరాత్రి జరిగింది దారుణం.

ఎం. కుమారస్వామి అనే ఉపాధ్యాయుడు 7 తేది రాత్రి గ్రామాంతరం వెళ్ళారట. అది కనిపెట్టి చింతల కోటేశ్వరరావు అనే వరసకు మరొక వ్యక్తితో కలిసి ఇంటిలోకి చొరబడి, అయ్యవారి భార్య చుట్టుముట్టి, ఆయన భార్య బుజ్జమ్మపై అత్యాచార యత్నం చేశారట.

అదృష్టవశాత్తు ట్యూషనుకోసమని వచ్చి, ఆ ఇంట్లోనే నిద్రపోతుండిన పిల్లలు కొందరు బిగ్గరగా కేకలు వేయడంతో గ్రామస్తులు గుమిగూడి, వారిని తరిమివేశారట. మరునాటి రోజు అయ్యవారు వచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేయబోయేసరికి, ఆ గ్రామస్తులే అతడ్ని నివారించి, సంపురామని బెదిరించారట. అతను రెండురోజులు లోలోపలే మదన పడి, చివరకు తెగించి 10 తేది పోలీసులకు ఫిర్యాదుచేశాడట.

అప్పటినుంచి, పాపమీ బడిపంతులును గ్రామస్తులు వేధిస్తున్నారని, హింసలపాల్జేస్తున్నారని తెలిసింది. ఎస్ పి గారు జోక్యం చేసుకుని అతనికి రక్షణ కల్పించడం అవసరం.

## దినపత్రిక నిల్చిపోయింది

యాంత్రిక పరమైన ఇబ్బందులు విద్యుత్ సరఫరాలో కోత విధించడంతో జమీన్‌రైతు దినపత్రిక ప్రచురణను 8 తేది నుంచి నిలిపివేయడం జరిగింది. పాఠకులు, ప్రకటన కర్తలు గమనించ మనవి.

## ఇండియన్ బ్యాంకుకు రెండు అవార్డులు

ఎప్పుడూ అప్పులివ్వడం తప్ప, ఆదాయం పెంచలేకపోవడమనే నెల్లూరు ఇండియన్ బ్యాంకు మేనేజర్ శ్రీ శర్మ గారి తన బ్రాంచికి రెండు అవార్డులు పొందినారు.

ఉత్తమ నిర్వహణ, డిపాజిట్ల సేకరణలో జయప్రాదనకో ఆంధ్రప్రదేశ్ అంతటిలోకి నెల్లూరు బ్రాంచి ప్రథమ స్థానం సంపాదించినందుకు, యాజమాన్యం శ్రీ శర్మకు రెండు రోలింగు



సహస్ర మాసం జీవి వై. బి రెడ్డిని సత్కరిస్తున్న డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి

షీల్డులు ప్రదానంచేసింది. గత నెల హైదరాబాదులో ఈ అవార్డులందుకొని వచ్చారాయన.

ఈ సందర్భంగా ఆయనని జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ 10 తేది నెల్లూరులో సత్కరించారు. ఆర్.డి.ఓ., డాక్టర్ ఎన్. నాగేశ్వరరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ వసుదేవ్, డి. ఎస్. ఓ. శ్రీ షేక్ మౌలాలి తదితరులు మాట్లాడారు.

## సహస్ర మాసజీవి వై. బి. రెడ్డి

సహస్రమాసాల సార్థకమైన వయస్సు పూర్తిచేసుకున్న శ్రీ వై. బి. రెడ్డిని ఇటీవల టౌన్‌హాల్‌లో, ఘనంగా సన్మానించారు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి సభ కధ్యక్షత వహించారు. మద్రాసు పెద్ది

—కొనసాగింపు 8వ పేజీలో


## హెరాల్డ్ కారు అమ్మకం

1969 మోడల్ నాలుగు డోర్ల హెరాల్డ్ కారు అమ్మబడును

మంచి కండిషన్‌లో వుంది. వివరాలకు సంప్రదించండి.

ఫోన్లు : 4514, 5991

## Two Bed room Flat for Rent.

Two Bed Room Flat at Raghava Apartments Tekkemitta, Nellore will be given for rent.

For further details contact :

T. VANAMALI — Phone : 5054

or

DR. P. CHANDRASEKHARAIAH — Phone : 4564



ఇదిగో! కొత్త

వైన్టేజ్

ఫోన్: 4212

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి నెల్లూరు

# Nirmala Tutorials

Nehru Mansions

OPPOSITE CHURCH GROUNDS

Near V. R. College

NELLORE — 524 003

OFFERS EXPERT COACHING BY EXPERIENCED LECTURERS

**B. L.** 3 YEARS – 5 YEARS

**Inter.** M. P. C., Bi-P. C., & C. E. C.

in Both English & Telugu Medium


Please register your Name immediately.

Coaching for other Courses will be started soon.

Sole Selling Agent : Phone : 3332

భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్

16/608 సుబేదారు పేటరోడ్ - నెల్లూరు



యస్. ఇ. ఐ. మోటార్లు, మోనోబ్లాకు మోటార్లు

- ISI అనుమతి పొందినది.
- D. R. D. A. నెల్లూరు వారిచే అప్రూవ్ చేయబడినది.
- నేషనలైజ్డ్ బ్యాంకుల ద్వారా సహాయం లభించును.
- అమ్మకము తర్వాత సంవత్సరకాలం ఉచిత సర్వీస్ చేయబడును.

Our Associate :

ప్రీమియర్ ఇంజనీరింగ్ కంపెని, 16/609, సుబేదారు పేటరోడ్, నెల్లూరు

# పాత నటుల పొరపాట్లు ఎందరు కొత్త నటులకు జీవం పోశాయో!

ఇప్పుడిగ్గురదే పైకి వస్తున్న ఒక హీరోను బుక్ చేయడానికి ఒక నిర్మాత వద్యాలు "మనుజా లేరుకదా? లేబ పెంచెరు" అని హీరోకి వంహాఅద్యాను చట్టూ తిన్న వందిమాగధులు. పావం! ఆ హీరో వాళ్ళమాటలనమ్మి అట్లాగే ఎక్కువపారితోషకం అడిగాడు. నిర్మాత గర్తాంతరోయు. "మళ్ళనవ్వి క⁻స్తా" అంటేది దక్కాపెళ్ళిగాయి. ఇంకోచోట హీరోను బుక్ చేసేశారు. ఇది తెలిసి మొదటి హీరో ఎంతగానో బాధపడి పోయాడు చేతుల కాలినతర్వాత ఆకులు పట్టుకుని ఏం ప్రయోజనం? గతంలో కూడా

**మా మద్రాసు ప్రతినిధి**

ఇట్లాగే ఒకరు నిరాకరించడంవల్ల మరొకరు ప్రసిద్ధిపొందిన సంఘటనలు ఎన్నో వున్నాయి.

"జంజీర్" హిందీ చిత్రకథను సలీమ్-జావేద్‌లు తయారుచేశాక స్క్రిప్టును ధర్మేంద్రకు వినిపించారు. అతగాడు "ఇజా స్పెక్టర్ సినిమా హీరో అవడమేమిటి?" అని నిరుత్సాహపరిచాడు. ఆ స్క్రిప్టును రాజ్‌కుమార్, జితేంద్ర, దేవానంద్ తిరస్కరించారు. చివరికది దర్శకనిర్మాత ప్రకాష్ మెహ్రా చేతుల్లోపడింది. అయన చదివి వెంటనే రాజ్‌కుమార్‌ను కలుసుకొని కథ వినిపించారు. "బ్రహ్మాండంగా వుంది. నేను ఏక్ట్ చేస్తాను. కాని, మధ్య డైరెక్టు చేస్తే బాగుండదు" అన్నాడు రాజ్‌కుమార్. ఆ తర్వాత సినిమాతంగంలో కాలూన దానికి ప్రయత్నిస్తున్న అమితాబ్ బచన్ మీద పడింది ప్రకాష్ మెహ్రా దృష్టి. ఆ చిత్రంతో అమితాబ్ బచన్ అగ్రశ్రేణి నటుల జాబితాలో చేరిపోయి, దరి తను దృష్టి దాడు.

"షోలే" లో గబ్బర్‌సింగ్ పాత్రను "డీ⁻ర్" చిత్రం ⁻ రీమేక్ చేద్దామని. వెంటనే ఆ విషయమే యాష్‌చోప్రా తివ్మగా రాజేష్‌ఖన్నా దగ్గరికి వెళ్ళారు. కాని, రాజేష్‌ఖన్నాకు అప్పటికి ఆ కథ యుతల ద్యయంతో ఏదో గొడవ వచ్చి వందున నేనే వ్కపు ఏర్పడివుంటే తను వహించాలని పట్టుపట్టారు. ఇంజా మహేంద్రు తిరస్కరించడంతో శ్యామ్‌బెనగల్ విను గత్తిపోయి ఆపాత్రకు ఒక నూతననటుని ఎన్నుకోదలిచారు. అప్పుడు ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణపొందిన షర్మ అళ్ళు మీద పడింది దృష్టి. అంతే ఆపాత్ర తోటి షరా⁻ అత్మ నిక్కుంభించింది



'ఓ ఇంటి కాపురం' చేస్తూ ఒక్కక్షణమైనా ఎడబాటెందుకని అడుగుతున్నాడు చంద్ర మోహన్, కామ్యపియను

దేవీ చేత వేయించాలనుకున్నారు రమేష్ సిప్పీ. కాని, అదేనమయానికి ఫెరోజ్ ఖాన్ చిత్రం 'ధర్మాత్మ' లో బుక్ అవడంవల్ల కాల్‌షీట్లు సర్దలేకపోయాడు దేనీ. చివరికాపాత్ర అమ్జద్‌ఖాన్‌కు దక్కింది. దాంతో విలనుడైపోయాడు.

"ప్యాసా" చిత్రంలో హీరోగా దిలీప్ కుమార్‌ను వేయాలనుకున్నాడు దర్శక నిర్మాత స్వర్గీయ గురుదత్. చివరి క్షణాల్లో దిలీప్ జారుకున్నాడు. రోజంలో గురుదత్ వెంటనే మేకప్ వేసుకొని, తానే ఆపాత్రను నిర్వహించడానికి నిశ్చయించారు. అలా దర్శకుడుగా నేకాక హీరోగాకూడా ప్రశంస అందుకున్నాడు గురుదత్.

ఇలాంటివి చెప్పుకపోవడానికి ఎన్నో సంఘటనలున్నాయి.

నటిస్తానన్నాడు. చివరికావేషా⁻కి అమితాబ్ బచన్ బుక్ అయ్యాడు.

"సత్నాకా సౌదాగర్" చిత్రంలో రాజ్‌కపూర్ సరసన వైజయంతిమాలను బుక్ చేయాలనుకున్నారు నిర్మాత రె అనంతస్వామి. ఇంతలో రాజ్‌కపూర్ వర్సనల్ డాక్టర్ బాలి ప్రేమలోపడి, వివాహమాడిందివైజయంతిమాల. అందు చేత నటించడానికి ఒప్పుకోలేదు. తగిన నాయికకోసం నిర్మాత గాలించి, చివరికి ఢిల్లీలో ఒక నృత్యప్రదర్శనలో హేమమాలినిని చూసి ఆమెకు అవకాశంకల్పించారు. దాంతో హేమ అమాంతంగా ఎదిగిపోయింది. "లాల్ పత్థర్" లో జహిదా "జానీ మేరానామ్" లో షర్మిలా టాగూర్ నిరాకరించిన పాత్రలను కూడా హేమమాలిని దక్కించుకుంది. "సీతా ఔర్ గీతా" లో ద్విపాత్రలు నిర్వహించడానికి ముంతాజ్ రెట్టింపు పారితోషకం అడిగింది. నిర్మాత రమేష్‌సిప్పీకి కోపమొచ్చి, హేమమాలినిని బుక్ చేశారు. దాంతో హేమ నెంబర్‌వన్ హీరోయిన్ అయిపోయింది.

'ఏక్ దూజే కే లియే' చిత్రం విషాదాంతం అని జితేంద్ర తిరస్కరించిన తర్వాతే "మరోచరిత్ర" హీరో కమలహాసన్‌చేత హీరోపాత్ర ధరింపజేశారు. అందులో నాయికగా ప్వరూప్ సంపత్‌ను నటించమని కోరితే "నటించడానికి ఏముంది ఆ పాత్రలో?" అందట! ఆతర్వాత రతి అగ్నిహోత్రిని బుక్ చేశారు, దాంతో రతి హిందీ స్టార్ అయిపోయింది.

"హరేరామ హరేకృష్ణ" చిత్రంలో జహిదా నిరాకరించిన పాత్రను జీనత్ అమన్ దక్కించుకుంది, "ఆ⁻ జుర్⁻" చిత్రంలో హరిజన యువతి పాత్రను






## ఈ పేజీ ఎట్లా వుందో చెప్పండి!

మారుతున్న పాఠకాభిరుచులకు, యువతరం అవసరాలకుతగిన విధంగా పత్రికలో మార్పు చేర్పులు చేయ సంకల్పించాం. అందుకు ప్రారంభంగా సినిమా పేజీలో ఈవారం మార్పుతెచ్చాం. ఈ కొత్త శీర్షిక ఎటావుంది? మీకు నచ్చిందా? ఇంకా మార్పులు చేయడం అవసరమా? మీ అభిప్రాయాలు తెల్పండి-

—సంపాదకుడు

## ప్రేక్షకుల పాతమోజుపై ప్రయోగాలు

ఓల్డ్ ఇజ్ గోల్డ్-అన్నారు. జగపతి పిక్చర్స్ అధినేత రాజేంద్రప్రసాద్ తన పాత చిత్రాల పాటల వన్నివేశాలను "నటనల చినుకులు-1" గా విడుదలచేశారు. దాన్నింట్లో పాత మీద మోజు కొందరికి తీరలేక విస్తోంది. అవిజయోత్సాహంతో రాజేంద్రప్రసాద్ "నటనల చినుకులు-2" విడుదల చేశారు. ఈ చిత్రం పాటలేకాక, కొన్ని హాస్యసన్నివేశాలు వైల్స్ వుంటాయి. కొత్తగా గొల్లపూడి మారుతీరావు, పద్మనాభం, రమణల కొన్ని హాస్య సన్నివేశాలు తీసి "నటనల చినుకులు-2" కి చేర్చారట.

ఇట్లాగే పద్మనాభం కూడా తమ చిత్రాలలోని హాస్యసన్నివేశాలను "హాస్యాభిషేకం"గా సమీకరించి దంచేస్తారట.

## ఆత్రేయ

చాలాకాలంగా అన్నమాచార్య చిత్రాన్ని తెరకెక్కించాలని ఆత్రేయ ఎంతో పరితపన పడ్డారు. దీక్షగా నిర్మాణం స్క్రిప్టును రూపొందించారు. కొన్ని కీర్తనలు కూడా రికార్డు చేశారు. ఇంతలో వున్నట్టుండి హైదరాబాద్‌లో సీతావక్మరాజు గారింట ఆత్మబంధు మాటలు... అన్నమాచార్య చిత్రాన్ని తాను అందుకోలేకపోతున్నట్లు ప్రకటించారు. ఇది అభిమానులు చాలామందికి బాధ కలిగించింది.

'అవంతరైతవి' చిత్రాన్ని ... వ్యయప్రియాపలకోళ్ళ ... అనే అయన నిర్మించారు. ఆచిత్రం ... లో మాడడం జరిగింది. ... వికి తన్నకుండా అవార్డులు వచ్చి...



'పతి' అంతటి మగవాడైనా తన పరువాలముందు పిల్లే వంటుంది

# జిల్లా ఎల్లలు చెరిపేసిన కందుకూరు మండలాలు

పరిపాలనా వ్యవస్థను ప్రజలముంగిటకు తీసుకువెళ్ళాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు తలపెట్టిన మండలాల వ్యవస్థ, ఏదో చేయబోతే, ఇంకేదో జరిగిన సామెతలా తయారైంది.

కందుకూరుకు సంబంధించి కొత్తగా 9 మండలాలు ఏర్పడ్డాయి. వీటిలో

మా విలేఖరి

కొన్ని మండల కేంద్రాలకు వెళ్ళాలంటే కేవలం [illegible] పట్టుగాని [illegible] మండలాల గ్రామాల [illegible] ప్రదర్శించిన అంతత్వం, [illegible] పరిస్థితులను [illegible], మండలాల వ్యవస్థ మూలంగా [illegible] కల్పిస్తున్నాయి.

పొన్నలూరు ఫిర్కాలోని ముద్దూరుపాడు, [illegible] మండలంలో చేర్చారు. కందుకూరుకు చాలా దగ్గరే కాకుండా, రాకపోకల సౌకర్యాల దృష్ట్యా కూడా ఇవి కందుకూరులో చేరిస్తే అనుకూలంగా, లేకుంటే పొన్నలూరులో కలిపి వుండాలి. ఇప్పుడీ గ్రామస్తులు జరుగుమల్లి మండలంలో వెళ్ళాలంటే, కందుకూరు, సింగరాయకొండ మండలం గ్రామాలు దాటుకుని, జరుగుమల్లి పోవాలి.

కొండపి ఫిర్కాలోని గవర్నమెంట్ మేకపాడు గ్రామాన్ని కందుకూరు మండలంలో కలిపారు. ఆ గ్రామస్తులు కందుకూరుకు రావాలంటే పొన్నలూరు ఫిర్కాను దాటి రావాలి.

సింగరాయకొండ మండలంలో చేరిన ముఖ్యంగా పాకల, చిన్నపల్లి గ్రామం పరిస్థితి ఇంకా విచిత్రం. ఇతర గ్రామస్తులు ఒక మండలాన్ని ఇంకొక ఫిర్కాను చుట్టి తిరిగి రావలసివుంటే, వీరు మాత్రం ఏకంగా జిల్లా సరిహద్దులు దాటిపోవలసి వస్తుంది. ఈ గ్రామాలనుంచి లింగసముద్రం చేరాలంటే, నెల్లూరు జిల్లా కావలి, కొండాపురం దాటుకొని పోవాలి.

పరిపాలనా వ్యవస్థను ప్రజలకు దగ్గర చేయాలనేదే ఈ నూతన వ్యవస్థ లక్ష్యమైతే, ఇంత కష్టనష్టాలకు గ్రామాలను ఎందుకు విడగొట్టారు? చెప్పలేకపోతున్నారు అని ప్రశ్నిస్తున్నారు ఆయా గ్రామాల ప్రజలు.

అదొక్కటే కాదు, ఏ ప్రాథమిక వసతులూ లేకుండా మండలాలు పెట్టడం వల్ల గ్రామస్తులేకాక, అధికారులు కూడా

—కొరవ 11వ పేజీలో

# నిర్వాహకుల వికాసంతోనే నవవికాస్‌కు నూకలు చెల్లాయా?

పల్లె పులిసింది, నోరూరించే సేవా కార్యక్రమాల పతకాలు కలిగిన, దేశ విదేశాలలోని ధర్మసంస్థలనుంచి నిధులు రాబట్టి ఎంతో ప్రచారార్భాటంతో ఆరేళ్ళపాటు నడిచిన కావలి 'నవవికాస్' సంస్థ పాలకవర్గం అంతర్యుద్ధాలకు, విభేదాలకు గురై శిథిలించి శిథిలించి మూతబడిపోయే దుస్థితికి చేరుకున్నది.

వితంతువులైన బాలబాలికలకు చదువుసాములు చెప్పించడం, సమాజ విరాదరణకు గురైన పతితలు, అనాథ స్త్రీలను చేరదీసి, వృత్తివిద్య నేర్పి స్వయంఉపాధి కల్పించడం ఈ సంస్థ ధ్యేయం. అందుకోసం 'ద సేవ్ ద చిల్డ్రన్ ఫండ్' అనే సంస్థ, నవవికాస్ లక్ష్యాలపట్ల ఆకర్షితమై మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించింది. ప్రభుత్వం ఎకరా స్థలం ఉచితంగా ఇచ్చింది. దానికి వ్యక్తిగా ఆదర్శ కృషిచేసిన పరిశుద్ధ సేవ సుబేదార్ అని నామకరణం చేశారు. ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షుడుగా లవణం దంపతులు, డాక్టర్ [illegible] రాయలక్ష్మి, దొడ్ల రామచంద్రారెడ్డి తదితరులు డైరెక్టర్లుగా పాలకవర్గం ఏర్పడింది.

తమాషాకోసం [illegible] కార్యక్రమం ప్రతి మండలంలో నవవికాసం కల్పించే అతి ప్రాయమైన సంస్థగా డి.కె. ఏర్పాటు రావడంతో పలుసార్లు ముఖ్యులు ఉదారంగా ఈ సంస్థ అభివృద్ధికి సహాయపడ్డారు. మొట్టమొదట ఈ సంస్థ తరఫున ఒక

## శిథిలమైపోయిన కావలి సేవా సంస్థ

బాల్వాడి స్కూలు పెట్టారు. ఆ స్కూలు పిల్లలకు పాలు, పండ్లవంటి ఆహారం ఇస్తున్నట్లు పిల్లల ఆరోగ్య పరీక్షలకు ఒక డాక్టరును ప్రత్యేకంగా నియమించినట్లు చెప్పుకున్నారు.

ఈ పరిదారం ఎట్లాతేలిందో కాని, దూరదూర దేశాలనుకూడా ప్రాకింది. సంస్థ నెలకొల్పిన మూడేళ్ళలోగానే [illegible] 'సొసైటీ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్' అనే సంస్థ నవవికాస్‌కు లక్ష 50 వేలు విరాళం ఇచ్చింది. దానితో పెద్దభవనం కట్టించారు. [illegible] ప్రారంభించారు.

అనాథ మహిళలకు ఉపాధి కల్పించే శిక్షణాకార్యక్రమాలకు దీన్ని వినియోగిస్తామని చెప్పారు నిర్వాహకులు. 25 మంది మహిళలతో కుట్టుకేంద్రం పెట్టి వాళ్లకి స్టైపెండ్ కూడా ఇచ్చినట్లు ప్రకటించారు. మరికొంతకాలం తర్వాత మగ్గాలమీద తయారీ; చాపల అల్లకం, పెయింటింగ్ కేంద్రం నెలకొల్పారు ఈ భవంతిలో.

—కొరవ 10వ పేజీలో


## హొటల్ చిన్ని ఇంటర్‌నేషనల్

నాగులమిట్టరోడ్, నెల్లూరు-524 001

Phone: 3391

ఎ. సి. – నాన్ ఎ. సి. వెజిటేరియన్ రెస్టారెంటు లీజుకివ్వబడును.

ఆసక్తిగలవారు పై అడ్రసుతో సంప్రదించండి.

## మాగాణి, యిల్లు అమ్మబడును

కోవూరు తాలూకా ఇందుకూరులో రోడ్డు ప్రక్క ఒకేప్లాటుగా వుండి తోట, పశువుల కొట్టాము, గుంట, బావి మొదలగు అన్ని సౌకర్యములు గల 3½ ఎకరముల మాగాణి అమ్మబడును, కావలసినవారు ఈ క్రింది అడ్రసు గలవారితో సంప్రదించండి,

బి. గోపాల్‌రెడ్డి
3/637 లక్ష్మీపురం
నెల్లూరు-2.




## PRESTIGE I. T. I.

( M. G. M. EDUCATIONAL TRUST )

Recognised by Govt. of India

Affiliation No. DGET/6/1/26/84 Dt. 31-8-82

RANGANAYAKULAPETA — NELLORE (A.P.)

Applications are invited from the eligible candidates for admission to the following trades to be commenced from August 1985 session. Fees will be collected as per the Government G. O.

1. Draughtsmen(Civil): 2 Years Course S. S. C. Passed with Composite Mathamatics
2. Fitter : 2 years course SSC Passed
3. Electrician : 2 years course SSC Passed

Application with Prospectus can be had from the Institute Office during office hours. Under Minorities Act this Institute is authorised to call for applications and admit the candidates as per merit.

Rtn. Haji Md. HYDER
Chairman

M.M. KHAN B.E.(Mech)
Principal & Correspondent

# అవిశ్వాసం ఊబిలో గూడూరు, కావలి చేర్మన్లు

కావలి, గూడూరు మునిసిపల్ కౌన్సిళ్ళ ఎన్నికలు ముగిశాయి. రెండింటిలోనూ తెలుగుదేశమే గెల్చింది. విశేషమేమిటంటే, ఈ ఫలితాలు ఉభయ మునిసిపల్ చేర్మన్లను గద్దె దింపడానికి మార్గం సుగమం చేశాయి.

కావలి 14 వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో అగ్రశ్రేణిష్ఠుడైన కర్రెద్దుల ఆనందరావు గెల్చారు. ఆయనకు 678 ఓట్లు, ఓడిపోయిన అల్లం రాధాకృష్ణయ్యకు 564 ఓట్లువచ్చాయి. మెజారిటీ 114 ఓట్లు, 28 ఓట్లు చెల్లలేదు.

ఈ ఎన్నికతో, 20 మంది సభ్యులున్న కౌన్సిల్‌లో ప్రతిపక్షం బలం 11కి పెరిగింది. ప్రస్తుత చేర్మన్, కాంగ్రెసీయుడుగా, యానాదిరెడ్డి అభ్యర్థిగానే ఏడాది క్రితం కుర్చీ ఎక్కారు. అయితే, ఎందువల్లనో అధికార పక్షంలోనే ఆయనపట్ల అసమ్మతులు మొదలైనాయి. చేర్మన్ను దించివేయాలని వారి పట్టుదల. యానాదిరెడ్డి ఈ సమస్యను పరిష్కరించకుండా నాన్చడంవల్ల వారిలోనే ఒక అసమ్మతి వర్గం తయారైంది. పెరిగిన ప్రతిపక్షంతో, చేర్మన్ను దించివేయాలనే పట్టుదలను వీరితో పెంచినట్లుంది. ఇందుకు వ్యతిరేక పక్షం సిద్ధమేగాని, కొత్తచేర్మన్ తమవారు కావాలని వారి షరతు. యానాదిరెడ్డి ఒకవేళ అవిశ్వాసానికి తలఒగ్గినా, ఈ షరతుకు ఒప్పుకోరు. పాపం అసమ్మతీయులు ఊరకుండలేక చేర్మన్‌పై కిలోలకొద్దీ అవిశ్వాస తీర్మానం దస్త్రాలు ప్రతిపక్షానికి పంపుతూ, కాలక్షేపం చేస్తున్నారు.

తెలుగుదేశం అసమ్మతీయులవాళ్ళో ఇంకేమి పేరుపెట్టినవాళ్ళో తెలియదు కాని, కొండవనాయుడుగారికికూడా ఇద్దరు కౌన్సిలర్లున్నారు. ఆయన తన బలాన్ని యానాదిరెడ్డికే అప్పచెప్తారని భావిస్తున్నారు.

### ఉప ఎన్నికల్లో దేశం గెలుపు

ఈ లెక్కలన్నీ కూడితే, అవిశ్వాసం పెట్టి, చేర్మన్ను ఇంటికి పంపడం చాలాసులువేకాని, ఆ తర్వాత ఎవరిని ఆ పదవిలో కూర్చోబెట్టాలనే విషయంలో ఏకాభిప్రాయం కుదరనందువల్ల, అసలు ఏకంగా కౌన్సిల్నే రద్దుచేయడం మంచిదన్న భావం కూడా వీరిలో కలుగుతున్నదట. ఇందుకు తెలుగుదేశంవారేకాక, అసమ్మతి వర్గీయులు కూడా సుముఖులేనట. యానాదిరెడ్డి నుంచే ఇంకా గ్రీన్‌సిగ్నల్ వచ్చినట్లు లేదు.

కౌన్సిల్ వచ్చినతర్వాత ఇద్దరు చేర్మన్లు మారినా, కల్గిన మేలేమీలేదు కాబట్టి, పట్టుకోడానికి ఏ దారైనా ఒక్కటేనన్న వేదాంతంతో, నిర్లిప్తంగా వున్నారు పౌరులు.

●●●

గూడూరులోని 2 వ వార్డుకు జరిగిన ఎన్నికలో తె. దే. అభ్యర్థి శ్రీ వేగపాటి రామచంద్రారెడ్డి 481 ఓట్ల మెజారిటీతో గెల్చారు.

ఈ గెలుపుతో గూడూరు కౌన్సిల్‌లో తె. దే. బలం 12కు పెరిగింది. మొత్తం 24 మంది సభ్యులున్న ఇందులో కాంగ్రెసీయులు 10 మందే. బి జె పి, సి. పి. ఎం. లకు చెరొకటి వున్నాయి.

చేర్మన్ శ్రీ మస్తానయ్య కాంగ్రెసీయుడు. ఆయన్ను దించడానికి గత ఏడాది యత్నిస్తే చివరిక్షణంలో వచ్చిన జి. ఓ. ఒకటి దక్కిం అడ్డంవేసింది. రేపు అగస్టులో మరోక అవిశ్వాస తీర్మానం పెట్టబోతారు. గెలుపుకూడా ఖాయమే. ఒక్క తెలుగుదేశానికి అందుకు సరిపడా బలంవుంది.

——

# తిరుమల వాసుల పైకినుక చంద్రబాబుదేనా?

తరతరాలుగా తిరుమలలో స్థిర నివాసం ఏర్పరచుకున్న తమను హఠాత్తుగా కొండపైనుంచి తరిమివేయాలని తీసుకున్న నిర్ణయం, దేవాలయ అభివృద్ధికోసం చేసింది కానేకాదని తిరుమల వాసుల దృఢాభిప్రాయం.

గత అసెంబ్లీ ఎన్నికల్లో తిరుమలలో కాంగ్రెస్‌పార్టీకి మెజారిటీ వచ్చింది. సుబ్బరామిరెడ్డి గెలుపుకు ఈ మెజారిటీయే కారణం. సాక్షాత్తు ముఖ్యమంత్రిగారి ముద్దుబిడ్డ చిత్తూరుజిల్లాలో, ప్రతిష్టాకరమైన తిరుమలలో కాంగ్రెసు అభిమానులుండడం తె. దే. నాయకులకు కష్టం కల్గించిందని, ఆ కక్షతోనే తమను మెడబట్టి బయటకు గెంటుతున్నారని వాళ్ళనుకుంటున్నారు.

దీనికి తగినట్లేవుంది దేవస్థానం అధికారుల ధోరణికూడా. 10 తేది ధర్మకర్తలమండలి సమావేశం జరిగితే, తిరుమలవాసుల పునరావాసం సమస్య ప్రస్తావనే జరగలేదు. కోట్లాది హిందువులను కలవరపరుస్తున్న ఈ సమస్యను అసలు సమస్యేకాదన్నట్లు నిర్లక్ష్యం చేయడంలో అంతరార్థం అర్థంకాక తికమక పడుతున్నారు అందరూ!

ఇదిట్లావుంటే కొండపైనుంచి స్థానికులను గెంటివేయడానికి అధికారులు సాకుగా చూపుతున్న 'మాస్టర్ ప్లాన్' గతంలో రాష్ట్రపతి ఆమోదం పొందింది కాదని, చంద్రబాబు నిరంకుశమైన సరికొత్త పథకమనికూడా తెలుస్తున్నది, అన్నారావు, పి. వి. ఆర్. కె. ప్రసాద్‌ల హయాంలో రూపొందిన మాస్టర్‌ప్లాన్ అంత క్రూరంగాలేదు.

తమ సమస్యను పదిరోజులలోపల పరిష్కరించకుంటే, [illegible] కుటుంబాలతోసహా ఇస్లాంమతంలో చేరతాం అని స్థానికుల పరిరక్షణ ప్రజాకమిటీ ధర్మకర్తల మండలిని హెచ్చరించింది. ఈమేరకు వారొక [illegible] ఇచ్చారట. కొందరు ఇస్లాంమత పెద్దలుకూడా కొండపైకి వచ్చిపోయినట్లు తెలుస్తున్నది.

**మా విలేఖరి**

తిరుమలలో ఈరోజు పరిస్థితి సలసల కాగే పెనంలా వుంది; పగలబోయే అగ్నిపర్వతంలావుంది. చేతులు కాలకముందే దీన్ని చల్లార్చకుంటే, పరిణామాలు దారుణంగా వుంటాయి.

### ఖరీదైన కాటేజీలు

తిరుమలలో కాటేజీలు మరీ ఖరీదై పోయాయి. 10 తేది జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో కొండపైని కాటేజీలన్నింటికీ రెట్టింపు చేయాలని తీర్మానించారు. దీనివల్ల కనీస కాటేజీ ఛార్జీ 20 రూపాయలైపోతుంది.

ఆదాయంతోపాటు ఆలయాధికారులకు ఆశకూడా పెరిగిపోతున్నట్లుందండీ! లేకుంటే ఈ దోపిడి ఏమిటి?

——



# ఉత్తరక్రియలు

మా తండ్రి

## పడియాల దశరథరామయ్యగారు

**3-7-85** తేది బుధవారం స్వర్గస్థులైరి.

వారి ఉత్తరక్రియలు

**13-7-85** తేది శనివారం గూడూరు, కరణాలవీధిలో

మా స్వగృహమున జరుగును.

వారి ఆత్మకు దైవసాన్నిధ్యంలో చిరశాంతి కలగాలని

ప్రార్థిస్తున్నాము.

కుమారులు : జనార్దనరావు, విజయకుమార్, రమేష్‌బాబు

కోడలు : ప్రభావతి

కుమార్తెలు, అల్లుళ్ళు : వాగిచెట్టి స్వర్ణలత-రామారావు, పసుపులేటి సుమతి-రాజబాబు

మనుమలు, మనుమరాళ్ళు : కాంతికుమార్, సీతామహాలక్ష్మి, కిరణ్మయి.

Printed & Published by N. Sree Ramamurthy, Printed at The Zamin Ryot Press, Thipparaluvari Street, Nellore (A. P.)